Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 299 19 గురువారం డిసెంబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00



# అవినీతిపై చర్చకు ప్రధాని వెనకడుగు

ఆదానీ అవినీతికి మోడీ ముసుగు
ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే
అవసరమైతే రాష్ట్రపతి భవన్ ముందూ ధర్నా
హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా
రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన ప్రభుత్వ పెద్దలు
ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు





4 లో

# భారత్,అమెరికాలది బలమైన బంధం

## అధ్యక్షుడు బైడెన్ బృందం వ్యాఖ్యలు భారత్

## పన్నుల భారంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్,డిసెంబర్18 (తెలంగాణ సమాజం):



మిగతా 7 లో

అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్.. మరోసారి భారత్ 'సుంకాల' అంశాన్ని ప్రస్తావిస్తూ..అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అమెరికా ఉత్పత్తులపై న్యూదిల్లీ అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తోందని ఆరోపించారు. దీనికి ప్రతీకార పన్ను తప్పదంటూ మళ్లీ హెచ్చరికలు చేశారు. ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదిలాఉండగా.. భారత్, అమెరికా సంబంధాలపై ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ యంత్రాంగం కీలక వ్యాఖ్యలు చేసింది. బైడెన్ పాలనలో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడిందని పేర్కొంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా దీన్ని కొనసాగించాలని ఆశాభావం వ్యక్తంచేసింది.దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాళ్లు మాపై పన్నులు విధిస్తే మేమూ అంతేస్థాయిలో పన్నులు వసూలు చేస్తాం. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు విధిస్తే మేము వారిపై అలాగే ఛార్జ్ చేయకూడదా? ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే. కానీ, మేం కూడా అలాగే స్పందిస్తాం' అని ట్రంప్ వివరించారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు కూడా ట్రంప్ పలుమార్లు సుంకాల అంశంపై ఇదేతరహా వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అత్యధిక సుంకాలు విధిస్తానని గతంలోనూ హెచ్చరించారు.

# అంబేడ్కర్‌ను అవమానించిందే కాంగ్రెస్

## అమిత్‌షాపై కాంగ్రెస్ విమర్శలు దారుణం

## ఎక్స్ వేదికగా మండిపడ్డ ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,డిసెంబర్18(తెలంగాణ సమాజం):

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న క్రమంలో...తాజాగా దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. అంబేడ్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టేందుకు షెడ్యూల్ కులాలు, తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎన్ని ప్రయత్నాలు చేసిందో ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. 'కొన్నేళ్ల పాటు కాంగ్రెస్ సాగించిన అరాచకాలు, ముఖ్యంగా అంబేడ్కర్‌ను అవమానించిన తీరును ఇప్పుడు చెప్పే అబద్ధాలతో వారు దాచలేరు. అలా అనుకుంటే వారు పెద్ద పొరబాటు చేసినట్లే. ఎస్సీ, ఎస్టీ వర్గాలను కించపరిచేందుకు రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ చేసిన ప్రయత్నాలను దేశ ప్రజలంతా చూశారు. మనం ఇలా ఉండటానికి అంబేద్కరే కారణం. గత దశాబ్దకాలంగా ఆయన ఆశయాన్ని నెరవేర్చేందుకు మా ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని బలోపేతం చేయడం, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన వంటి ప్రధాన కార్యక్రమాలు ప్రతిఒక్కరికీ ఉపయోగపడ్డాయి. అంబేడ్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలైన పంచతీర్థాన్ని అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వమే కృషి చేసింది. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన పెండింగ్ లో ఉన్న భూ సమస్యను మా ప్రభుత్వమే పరిష్కరించింది. నేను అక్కడ ప్రార్థనకు వెళ్లాను. అంబేడ్కర్ తన చివరి ఏడాదిలో గడిపిన దిల్లీలోని 26 అలీపూర్ రోడ్డును మేము అభివృద్ధి చేశాం. లండన్ లో ఆయన నివసించిన ఇంటిని మా ప్రభుత్వమే కొనుగోలు చేసింది. ఆయన్ను సంపూర్ణంగా గౌరవిస్తుంది మేమే. పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా మాట్లాడి కాంగ్రెస్ చీకటి చరిత్రను బయటపెట్టారు. ఆయన మాట్లాడిన వాస్తవాలను చూసి వారు సైతం ఉలిక్కిపడటంతో పాటు ఆశ్చర్యపోయారు. అందుకే ఇప్పుడు వారు నాటకాలాడుతున్నారు. కానీ, ప్రజలకు నిజం తెలుసు' అని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో షా మాట్లాడిన వీడియోను ఆయన పంచుకున్నారు. రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా అంబేడ్కర్ ను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. షా దళితులను అవమానించారంటూ కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆరోపించారు. బుధవారం పార్లమెంటు ఆవరణలో అంబేడ్కర్ ఫొటో పట్టుకొని నిరసన తెలిపారు. ఆయన హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి.



# ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

## గురివింద చందంగా కాంగ్రెస్ వ్యవహారం

## సిఎం ధర్నా చేయడం దారుణం: కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్18 (తెలంగాణ సమాజం):



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గ సహచరులతో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్ రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తోందని.. అదానీ అంశంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రూ.100 కోట్లు అదానీ కంపెనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ రూపంలో తీసుకుని ఒప్పందాలు తీసుకున్నారని.. ఎందుకోసం రూ. 100 కోట్ల సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందకోట్ల రూపాయలను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు గుర్తులేదా అంటూ ప్రశ్నించారు.

# దమ్ముంటే ఫార్ములా-ఈ రేసింగ్‌పై

## శాసన సభలో చర్చ పెట్టండి.. నేను రెడీ - కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 18 (తెలంగాణ సమాజం):



దమ్ముంటే ఫార్ములా ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు.

# మరో ఉచిత హామీకి ఆప్ హామీ

## సీనియర్ సిటిజన్లకు

## ఉచిత వైద్య సేవలు అందిస్తాం

## ఎన్నికల ముందు ఆప్

## అధినేత కేజ్రీవాల్ ప్రకటన

న్యూఢిల్లీ,డిసెంబర్18 (తెలంగాణ సమాజం):

ఇప్పటికే అనేక ఉచిత హామీలతో అదరగొడుతున్న ఆప్ అధినేత కేజ్రీవాల్ మరో హామీ గుప్పించారు. వచ్చే ఏడాది దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ఆప్ కీలక హామీ ప్రకటించింది. దిల్లీలోని సీనియర్ సిటిజన్లు అందరికి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది.



మిగతా 6 లో




తెలంగాణ సమాజం

# కొప్పుసూరు కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో అంజన్న సాములు కలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి. 18**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొప్పుసూరు కాలనీ గ్రామంలో అభయాంజనేయ స్వామి మాలలు ధరించిన స్వాములు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



కొప్పుసూరు కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయంలో అంజన్న సాములు కలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి. 18

ములుగు జిల్లా వాజేడు మండలంలోని కొప్పుసూరు కాలనీ గ్రామంలో అభయాంజనేయ స్వామి మాలలు ధరించిన స్వాములు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.






# మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి ఎంఈఓ రత్నమాల గారికి వినతి సమర్పణ

**డిసెంబర్ 19 వరంగల్ జిల్లా**

చెన్నారావుపేట మండలం మరియు నెక్కొండ మండలం ఆదర్శ ఉపాధ్యాయులు, ఆదర్శ ఉపాధ్యాయుల యూనియన్ పిలుపుమేరకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల సాధనకై, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మోడల్ స్కూళ్లను, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ లో విలీనం చేసి 010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరికీ వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా ఒకే నోటిఫికేషన్ ద్వారా నియమించబడినటువంటి రెండవ దశలో నియమించబడిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీసులు నోషనల్ ఇంక్రిమెంట్ దానితోపాటు 194 మోడల్ స్కూల్ లో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులను ప్రొవైడ్ చేయాలని కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని సుదీర్ఘంగా మోడల్ స్కూల్ లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించి వాటికి ఉన్నత స్థానంలో తీసుకెళ్లాలని అదేవిధంగా మోడల్ స్కూల్ లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని అమీనాబాద్ మరియు నెక్కొండ మోడల్ స్కూల్ టీ ఎం ఎస్ టి ఏ విభాగం నుండి ,నల్ల తీగల యాకయ్య ,మూడు మౌలాల్ వంగ సంతోష్ , ఎంఈఓ రత్నమాల గారికి తమ యొక్క విన్నపాన్ని సమర్పించడం జరిగింది. ఈ విషయానికి స్పందించి ఎంఈఓ గారు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది



# వేస్ట్ డికంపోజర్ తయారీపై రైతులకి అవగాహన కల్పిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్

**తెలంగాణ సమాజం**

**కంగ్టి, డిసెంబర్ 18**



నాగూర్ కె గ్రామ శివారులో నీ రైతు క్షేత్రములో వేస్ట్ డీకంపోజర్ తయారీ మరియు వాడకంపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించడం జరిగింది వేస్ట్ ఢీకంపోజర్ వ్యవసాయంలో వినూత్న విప్లవానికి నాందిగా నిలుస్తుంది అని వేస్ట్ డీకంపోజర్. కేవలం 20 రూపాయలతో కొనుగోలుచేసిన ఒక చిన్న బాటిల్ సేద్య స్తితిగతులను మార్చేస్తోంది.అని దీనితో తయారు చేసిన ద్రావణాన్ని ఎకరాకు 200 లీటర్ల చొప్పున 6 రోజుల వ్యవధితో 4 సార్లు అందిస్తే చాలు భూమిలో సేంద్రీయ కర్బనశాతం అనూహ్యంగా పెరిగి దీనివల్ల టన్నులకొద్దీ పశువుల ఎరువు వాడకుండానే రైతులు సులభంగా పంటలు పండించవచ్చు చీడపీడల సమస్యను అధిగమించవచ్చు అని వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్ రైతులకి తెలిపారువేస్ట్ డికంపోజర్ అంటే ఏమిటి?ఇది స్థానిక ఆవు పేడ నుండి అభివృద్ధి చేయబడిన సూక్ష్మజీవుల కన్సార్టియం, ఇది నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు బయోఫెర్టిలైజర్ మరియు బయోకంట్రోల్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది . వేస్ట్ డికంపోజర్ యొక్క గుణకారం మరియు అప్లికేషన్ చాలా సులభం మరియు ఎక్కువ నైపుణ్యం అవసరం లేదు. ఇది ఉత్పత్తి రైతులకు స్నేహపూర్వకంగా మారుతుంది.వేస్ట్ డెకంపోజర్ తయారీ విధానం..ఒక ప్రత్యేక బకెట్‌లో 2 కిలోల బెల్లం యొక్క సజాతీయ ద్రావణాన్ని తయారు చేసి, ఈ ద్రావణాన్ని నీటిలో పోయాలి . 2. వేస్ట్ డికంపోజర్ మదర్ కల్చర్ యొక్క మొదటి కొనుగోలు కోసం దానిని విశ్వసనీయ మూలం నుండి పొందండి. డ్రమ్‌లోని మంచినీటి ద్రావణంలో 30గ్రా మదర్ కల్చర్ వేసి బాగా కలపాలి.వేస్ట్ డికంపోజర్ స్ప్రే ప్రయోజనాలు ఏమిటి?వేస్ట్ డికంపోజర్‌తో ఫోలియర్ స్ప్రే వివిధ పంటలలో అన్ని రకాల బ్యాక్టీరియా, ఫంగల్ మరియు వైరల్ వ్యాధులను సమర్థవంతంగా నియంత్రిస్తుంది . రైతులు రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా కుళ్లిపోయిన వ్యర్థాలతో వ్యవసాయం చేయవచ్చుఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తిర్ణాధికారి సంతోష్ , రైతులు పాల్గొన్నారు

# పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచిన -కేంద్ర హెూం మంత్రి అమిత్ షా

## అంబేద్కర్ విజ్ఞాన వేదిక వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్

**పరిగి (తెలంగాణ సమాజం ప్రతినిధి) డిసెంబర్ 19**

ఈ భారత దేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుండి వివక్షతకు గురవుతున్నటువంటి ప్రతి ఒక్కరిని అన్ని మతాలలో, వర్గాలలో ఉన్నటువంటి మహిళలకు మరియు ప్రతి ఒక్కరినీ రాజ్యాంగ రచన ద్వారా మనుషులుగా చేసినటువంటి మహానీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన మరొకసారి తన వైఖరిని వెళ్ళగక్కిన బిజెపి పార్టీ కేంద్ర మంత్రి అమిత్ షా మీరు రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రాజ్యాంగం కోసం తన సర్వస్వం రాజ్య ప్రజల కోసం త్యాగం చేసిన మహనీయుని 100 సార్లు స్మరించిన తప్పులేదు. మీకు మీ మనువాద పార్టీలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే ముందు నుంచే చిన్నచూపు ఇట్టి విషయాన్ని ఇప్పుడు ఇంత టెక్నాలజీని ఉన్న సమయంలో కూడా మీరు మళ్లీ మనువాదం వైపు ఈ ప్రజలను మళ్లించడం అనేది ప్రజలు గ్రహిస్తున్నారు కావున మీరు చెప్పినటువంటి వాక్యాలు రాజ్యాంగబద్ధంగా లేవు అదే విధంగా నేటి సమాజంలో విద్యార్థులకు యువతకు మీరు దేవుణ్ణి స్మరిస్తే స్వర్గం ఉంటుందని చెప్పడం విద్యార్థులను మూఢత్వం వైపు మళ్లించడం అవుతుంది విద్యార్థులను ఇంత టెక్నాలజీ ఉన్న సమయంలో విద్యార్థులను సైన్స్ వైపు మళ్లించే ప్రయత్నం చేయాలి తప్ప మళ్లీ కొన్ని వేల సంవత్సరాలు వెనుకకు తీసుకుపోయే ప్రయత్నం మీకు తగదని మీరు చెప్పినటువంటి స్వర్గం ఎక్కడున్నదో మీరు ప్రజలకు యువతకు పార్లమెంటు సాక్షిగా చెప్పాలని, మీకు వచ్చినటువంటి ఈ అవకాశం కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి కూడా డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగం ప్రకారం మీకు వచ్చిందని విషయం గుర్తుంచుకోవాలి అదే విధంగా విభిన్న మతాలు, విభిన్న కులాలు, భిన్నత్వంలో ఏకత్వం, ప్రతి అంశం రాజ్యాంగంలో పెట్టి రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర హక్కులు, అదేవిధంగా నేడు భారతదేశంలో ఉన్నటువంటి ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం రాజ్యాంగం మాత్రమే అన్న అంశం మీకు తెలవదా, గతవేల సంవత్సరాల నుండి దేవుడి పేరుతో మన ధర్మ శాస్త్రం ప్రకారం కొన్ని సామాజిక వర్గాలను గుడికి బడికి దూరంగా చేసినటువంటి సమాజం నుండి అందరూ చదువుకోవాలి అందరూ ఎదగాలి అందరూ చదువుకున్నప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందు ఉందని విద్యను స్త్రీ , పురుషులు సమానంగా ప్రతి ఒక్కరికి అందించేందుకు కృషి చేసినటువంటి మహనీయులు మహాత్మ జ్యోతిబాపూలే అంబేద్కర్ , ఈ మహనీయుల అడుగుజాడలలో ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించారు అనే అంశం ఇప్పటికీ ఈ సమాజం గుర్తుంటుంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేవుడు అనేది నమ్మకం రాజ్యాంగం అనేది సైన్స్ గా, అదేవిధంగా దేవుడితో రాజకీయం చేయొద్దని ఆరోజే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్పష్టంగా చెప్పడం జరిగింది.



కావున ఇప్పటికైనా పార్టీలు గ్రహించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి యొక్క రాజ్యాంగానికి లోబడి పాలన చేయాలని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా వారి హక్కుల కోసం వారి విధుల కోసం రాజ్యాంగాన్ని మాత్రమే ప్రామాణికంగా చేసుకొని జీవించాలని తెలియజేస్తున్నాం

# చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఆరోగ్య సమస్యల పై పలు జాగ్రత్తలు పాటించాలి

## ఖమ్మం ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్. నారగానిరాంప్రసాద్ సూచించారు

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 18**

ఖమ్మంచలి తీవ్రత పెరిగినందున రాత్రిపూట ఉష్ణో గ్రతలు పడిపోయి చలితో ప్రజలుఇబ్బందులు గురికాకుండా తగిన జాగ్రత్తలతో ఉండాలని ఉదయం, రాత్రివేళల్లో మంచు కురుస్తోంది.ఈ కాలంలో వృద్ధులు, పిల్ల లకు కష్టకాలం ఎదురవుతున్న సమస్యలపట్ల.పలు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యా సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఏమాత్రం ఆదమరిచినా అనా రోగ్యంబారినపడేఅవకాశాలున్నాయి.చిన్నపాటి ఆరోగ్య సూత్రాలు పాటిస్తే ఇబ్బందులు తలెత్త వని ఖమ్మం ప్రభుత్వ వైద్యా నిపుణులు అసిస్టెంట్ ప్రొఫెసర్ మెడికల్ కాలేజీ మెడికల్ ఫిజీషియన్ యం డి డాక్టర్ నారగాని రాంప్రసాద్ జలకు పలు సూచనలు చేశారు వివరాల చలి తీవ్రత ఎక్కువ గా ఉన్న నేపథ్యంలో వ్యాపించనున్న వ్యాధి సమస్యలపై వివరిస్తూ అస్తమా, సీవోపీడీ లాంటి సమ స్యల వల్ల శ్వాస ఆడకపోవడం ఇతర ఇబ్బం దులు ఎదురవుతాయి.ముఖ్యంగా డస్టెట్స్,పుప్పొడి,పెంపుడు జంతువులు,ఫంగస్ వంటి ఇండోర్ అలర్జీలు అస్తమా సమస్యలను ప్రేరేపి స్తాయి. వీటిపట్ల జాగ్రత్తగా ఉండాలి.అధిక చలితో ముక్కు, చెవుల్లో ఇన్ఫెక్షన్లు కూడా వస్తాయి.ఉదయం వాకింగ్కు వెళ్లే వాళ్లు ఎండ వచ్చిన తర్వాత చేయడం మంచిది.చెవిలో నొప్పి ఎక్కువగా ఉంటే మాత్రం ఈఎన్టీ నిపుణు లకు చూపించాలి. చలి తగలకుండా బయటికి వెళ్తే ఉన్ని దుస్తులు ధరించాలని పలు జాగ్రత్తలు పాటిస్తూ గోరువెచ్చని నీళ్లు త్రాగుతూ ఉండాలని నిలువ ఉన్న ఆహారాన్ని తీసుకోకుండా వేడి ఆహారాన్ని తీసుకుంటూ ఉండడం మంచిదని శరీరం పొడి భారీ పోకుండా ఉండాలంటే నీళ్లు ఎక్కువగా తాగుతూ ఉండాలని అలాగే ఆరోగ్య నియమాలు పాటిస్తూ పండ్లు పండ్ల రసాలుఎక్కువగా తీసుకుంటూ ఉండాలని చల్లటి పదార్థాలు తీసుకోకుండా ఉంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్న వాళ్ళమవుతామని తెలియజేశారు



# మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటేటి వీరభద్రం ముందస్తు అరెస్టును ఖండించండి

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో డిసెంబర్ 18**

ఖమ్మంరేపు జరగబోయే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లా పోలీస్ అధికారులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ మరియు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయినా గుంటేటి వీరభద్రయ్య అక్రమ అరెస్టును ఖండించండి. ఖమ్మం జిల్లా మాల మహానాడు సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం ఎంతో గత కొంతకాలంగా మాల మహానాడు సంఘానికి నాయకత్వం వహిస్తూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా శాంతియుతంగా పోరాడుతున్నటువంటి ఉద్యమ నాయకుడిని ఖమ్మం జిల్లా పోలీసులు అధికారులు అరెస్టు చేయడాన్ని మాల మహానాడు ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఆ ఉద్యమ నాయకుడిని వెంటనే విడుదల చేయాలని మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి , ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ గుమ్మడి కనకరాజు డిమాండ్ చేశారు.



# ప్రాజెక్ట్ పనుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్. ముజమ్మిల్ ఖాన్

## శాఖలు సమన్వయం తో సమస్యలు పరిష్కరించాలి వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, తెలంగాణ సమాజంలో బ్యూరో డిశంబర్- 18**

ఖమ్మంజిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్ట్ ల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో వివిధ ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నేషనల్ హైవే 365 బిజీ ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ కు ప్యాకేజి-1,2,3 లకు సంబంధించి 1358.1650 ఎకరాల భూ సేకరణకు గాను 1292.1825 ఎకరాలకు అవార్డ్ పూర్తి చేసినట్లు, నేషనల్ హైవే ద్వారా రూ. 362.17 కోట్లు పరిహారాన్ని డిపాజిట్ చేసినట్లు ఆయన అన్నారు. రూ. 355.85 కోట్ల నష్ట పరిహారం రైతుల ఖాతాలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ కి కావాల్సిన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా చేయాల్సిన భూసేకరణ, పూర్తి చేసినది, ఇంకనూ చేయాల్సినది, కోర్టు కేసులో వున్నది తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.సీతారామ ఎత్తిపోతల పథకం ఏన్కూరు లింక్ కాల్వ మిగులు భూసేకరణ పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనుల భూసేకరణ కు రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పమిచేయాలన్నారు. భూసేకరణ చేసిన ప్రాజెక్టులకు సంబంధించి పనులు అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఇర్రిగేషన్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

## దాత : వాంకుడోత్ స్వరూప అమిత్ కుమార్

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

నర్సంపేట లో 24 వ మండల పూజ మహోత్సవం సందర్బంగా ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో బీజేపీ రాష్ట్ర నాయకులు వాంకుడోతూ స్వరూప అమిత్ కుమార్ అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, నర్సంపేట కాంటెస్టెడ్ ఎం ఎల్ ఏ అభ్యర్థి కంభం పాటి పుల్లారావు,దేవాలయ కమిటీ అధ్యక్షులు సైపా సురేష్, పెండ్యాల యాదగిరి, మాజీ పట్టణ అధ్యక్షులు నాగరాజ్ సింగ్, మాజీ పట్టణ అధ్యక్షులు జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నే జగన్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, దళిత మోర్చా నాయకులు పృద్వి రాజ్,ఖానాపూర్ మండల అధ్యక్షులు అబోతు రాజు, శేఖర్,బుసని ,తదితరులు పాల్గొన్నారు.





# ఎన్టీఆర్ అభిమానికేతినేని హరిస్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం

## ఖమ్మం జిల్లాలో ఎన్టీఆర్ అభిమానులు నిరసన కార్యక్రమం






**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో.డిసెంబర్ 18:-**

ఖమ్మం.నిన్న జరిగిన విలేకరులతో అసెంబ్లీ ఆవరణంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎన్టీఆర్ ఘాటును తొలగించి అసెంబ్లీ సముదాయాలు కట్టాలి అనే వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఖమ్మం జిల్లాలోని ఎన్టీఆర్ అభిమానులు ఆందరూ కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘనంగా ఎన్టీఆర్కు నివాళులర్పించరు.ఎన్టీఆర్ అభిమాన నాయకులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీని కట్టాలని అన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాని కేతినేని హరీష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక యుగ పురుషుడని పేదవారి పెన్నిధి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువచేస్తూ ప్రజలకు గుండెల్లోచిరస్థాహేగా నిలిచిన ఉన్న నాయకుడని అంతేకాకుండా కూడు,గుడ్డ,నీడ కోసం ప్రజల్లో అనునిత్యం ఉంటూ ప్రజల గుండెల్లో నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని మండిపడ్డారు. తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గే నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడు కాదు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత శిఖరం అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు మందవరపు సుధాకర్, మీగడ రామారావు, మోతవరపు సుధాకర్, చింత నిప్పు నాగేశ్వరరావు అన్నేటి పృథ్వి కూచిపూడి జై, నల్లగండ్ల లక్ష్మణ్, బోడిపూడి రవి, చల్లగుండ్ల రమేష్, తాళ్లూరి నారాయణరావు, నర్రాపునేని శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో...

# నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు ముఖ్యం

## రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్.

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 18.**

నకరేకల్ నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు తనకు ముఖ్యమని వారి కష్టనష్టాల్లో తాను ఎల్లప్పుడూ ఉంటానని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కడపర్తి గ్రామానికి చెందిన ఇంద్రకంటి వెంకటేశ్వర్లు కృష్ణవేణి కుమారుల నూతనపట్టు వస్త్ర అలంకరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ వంటపాక యాదగిరి స్వగృహంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చీమల గడ్డ ఎస్సీ కాలనీ సమీప బంధువైన దైద కలమ్మ దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బ%శీ%ధువులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





# అవినీతిపై చర్యకు ప్రధాని వెనకడుగు

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్,డిసెంబర్18(తెలంగాణ సమాజం):**


భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపుర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సై అంటే అసెంబ్లీలో ఆదానీ అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు. అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీపీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.

telanganasamajam.com
తెలంగాణ సమాజం
తెలుగు దినపత్రిక

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు సంఘీ భావం తెలిపిన మారుతీ కిరణ్ బూనేటి

**వికారాబాద్ డిసెంబర్ 19 తెలంగాణ సమాజం రిపోర్టర్**


కాంట్రాక్టు పద్ధతిలో విద్యా శాఖ సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని వికారాబాద్ ఆర్ డి ఓ ఆఫీస్ వద్దా నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షకు సంఘి భావం తెలిపిన బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్ , పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి . బిజెపి యువ నాయకులు వడ్ల నందు ,ఈ దీక్షను ఉద్దేశించి మారుతీ కిరణ్ గారు మాట్లాడుతూ:-లి బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన నుండి తమను రెగ్యులర్ చేయాలని సమ్మె నిర్వహిస్తున్న తమ గోడును విన్న పాపాన పోలేదు,తమ దీక్షా సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ అధికారంలోకి రాగానే వెంటనే తమను సచివాలయానికి పిలిపించుకుని తమను రెగ్యులర్ చేసే బాధ్యతను తీసుకుంటానని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు తమ విషయం పట్టించుకున్న పాపాన పోలేదని అప్పుడు ఇప్పుడు ప్రజలను గత ప్రభుత్వం ఇప్పుడున్న ఈ ప్రభుత్వం మోసం చేస్తున్నాయని మండిపడ్డారు అలాగే ఉద్యోగుల సమస్య తీరే వరకు భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మాట ఇస్తున్నామని ఈ సమస్య పరిష్కారానికి ఎక్కడి వరకైనా మీతో వస్తామని ప్రభుత్వం ఇకనైనా దిగి వచ్చి తమ డిమాండ్లను పరిష్కరించాలని లేకుండా భారతీయ జనతా పార్టీ తరుపున ఉద్యోగులకు మద్దతుగా పెద్ద యెత్తున నిరసన కార్యక్రమాలను చేపడతాం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సౌవు శ్రీలత , బిజెపి సీనియర్ నాయకులు పాండు గౌడ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు , జాజుల అనిల్ , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య , పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ,బిజెపి యువ నాయకులు సందీప్ తదితరులు పాల్గొనడం జరిగింది




# అధికారం రాగానే అహంకారం వస్తుంది రాజకీయ పార్టీ నాయకులకు

**పరిగి డిసెంబర్ 19తెలంగాణ సమాజం రిపోర్టర్**

అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని సమస్యలు ప్రతిపక్షంలోకి రాగానే ఎందుకు గుర్తొస్తాయి ఈ నాయకులకు? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై పోరాడే నాయకులంతా అధికారం రాగానే ఆ సమస్యలను ఎందుకు మర్చిపోతారు... ప్రజల సమస్యలను గాలికి వదిలేసి అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీలో,బహిరంగ సభల్లో,మీడియా సమావేశాల్లో, సోషల్ మీడియా వేదికగా ఒకళ్ళ నొకరు దూషించుకోవడమే తప్ప అభివృద్ధిపై,ప్రజలు పడుతున్న సమస్యలపై కొంచెం కూడా దృష్టి సారించడం లేదు ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూసే బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదల బ్రతుకులు మారేది ఎన్నడు,ఆ బ్రతుకులు తెల్లారేది ఎప్పుడు...???రాష్ట్రంలో ఉన్న సమస్యలను గాలికి వదిలేసి ఎంతసేపు కొత్త సమస్యలు సృష్టించుకుని వాటిపైనే అసెంబ్లీలో వాదనలు ప్రతివాదనలు తప్ప నిజంగా పేదల సంక్షేమం గురించి విద్యా,ఆరోగ్యం, ఉపాధి ఉద్యోగం గురించి మరియు ప్రభుత్వ ఆస్తులు కాపాడే విషయంలో గానీ ఎప్పుడు మాట్లాడుతారని సమావేశాలను వీక్షిస్తున్న ప్రజలు ఎదురు చూస్తున్నారు...ఏ పార్టీని నమ్మాలో ఏ నాయకుడిని నమ్మాలో అర్థం కాని సందిగ్ధంలో ఉన్న మామూలు జనాలు....ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రజలకు అండగా ఉండే నీతి నిజాయితీ నిస్వార్థం గల కొత్త నాయకులు రావాల్సిన అవసరం ఏర్పడింది...అది యువత నుండే రావాలి...కానీ నా యువత మద్యం మత్తులో,డ్రగ్స్ గంజాయి మైకంలో,బెట్టింగ్ మాఫియాలో బిజీగా ఉంది...ఇగ సమాజం గురించి ఆలోచించే తీరిక ఎక్కడుంది...భవిష్యత్ సమాజం గురించి ఆలోచిస్తుంటే ఒక రకమైన భయం కలుగుతుంది



# పంచాయతీల సర్వేను అకస్మికంగా తనిఖీ చేసిన జడ్ పి సీఈవో ఎన్ ప్రేమ్ కరణ్ రెడ్డి.

## ఇంటి యాప్ లో వివరాలు తప్పక పొందుపరచాలి.

**దామరచర్ల తెలంగాణ సమాజం మృతింది డిసెంబర్ 18.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పొందుపరచాలని జెడ్పి సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు. బుధవారం దామరచర్ల కేంద్రంలోని ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జెడ్పి సీఈవో ప్రేమకరణణ్ రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇల్లు లేక ఫ్లాట్ ఉండి కిరాయింట్లో ఉంటూ జీవనం గడుపుతున్న వారు వృద్ధులు వికలాంగులు భూమి లేని వారు నూతన ప్రభుత్వ ఇల్లు కి అర్హులుగా భావించాలని అధికారులకు చెప్పారు. ప్రజా పాలనలో కార్యక్రమంలో ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఆధారాలను ఆధారంగా పంచాయతీ సిబ్బంది సమగ్రంగా ఆధారాలు సేకరించి యాప్ లో ప్రవేశపెట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిజమైన పేదవారి ని గుర్తించే బాధ్యత గ్రామ పంచాయతి సిబ్బంది పై ఉన్నదని అన్నారు. నిజంగా ఇల్లు లేక దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు పేరుతో ప్రభుత్వం అందించేందుకు ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అందుకు అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు,దామరచర్ల కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డి తదితరులు ఉన్నారు.



# స్కూల్ తనిఖీ చేసిన ఎంపీడీవో మహేష్ బాబు

**దోమ డిసెంబర్ 19తెలంగాణ సమాజం రిపోర్టర్**

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐయనాపూరు పాఠశాలను సందర్శించి అక్కడ మధ్యాహ్నా భోజనం పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్నా భోజనం కమిటీ సభ్యులకు నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని ఆదేశించడం అయినది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల, ఆయినాపూర్, పాలెపల్లీ మరియు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ. వెంకట్, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొనినారు.



# పాలేపల్లి మరియు అయినాపురు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

## - ఎంపీడీవో హెచ్ మహేష్ బాబు

**దోమ డిసెంబర్ 19తెలంగాణ సమాజం రిపోర్టర్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ గత మూడు రోజుల నుంచి మొదలు కాబడి 36 లాగిన్లతో అందరు పంచాయత్ కార్యదర్శి లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఐకేపి సిబ్బంది, మండల్ పరిషత్ సిబ్బంది సహకారంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను వారికి ఉన్నటువంటి ఇంటి వనరుల సంబంధించిన వివరాలు నమోదు చేయబడుచున్నది. అందులో భాగంగా ఈరోజు అయినాపూర్, పాలేపల్లి లో వెరిఫికేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు సంతోషి, నరేందర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ జయమ్మ పాల్గొనినారు.



# కేటీఆర్ ను మర్యాదపూర్వక కలిసిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 18**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో కడ్తాల్ మండలలో పర్యటించేందుకు సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కడ్తాల్ మండలంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్విన్ గ్రామంలో నిరుపేదరాలికి నిర్మించిన నూతన ఇంటిని ప్రారంభించేందుకు రావాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేటీఆర్ త్వరలోనే కడ్తాల్ మండలంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# ముద్విన్ లో హెల్త్ క్యాంప్ ను పరిశీలించిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్

**కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 18**

కల్వకుర్తి కడ్తాల్ మండలంలోని ముదివెన్ గ్రామంలో బుధవారం ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ హెల్త్ క్యాంప్ ను పరిశీలించారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో కడ్తాల్ మండలంలో కొనసాగుతున్న హెల్త్ క్యాంప్ మూడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ వైద్యానికి నోచుకోలేని బడుగు బలహీన వర్గాల కోసం వారికి వైద్యం అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఈ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు నాయకులు పొట్టి శ్రీను వినోద్ శంకరయ్య జంగయ్య జగన్ గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిప్పు తగిలి కంది పంట దగ్ధం...

## ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్న వేడుకోలు..

**దోమ డిసెంబర్ 19 తెలంగాణ సమాజం రిపోర్టర్**



పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలో ఉటుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... ఊటుపల్లి గ్రామానికి చెందిన బండి నరసయ్య తన రెండెకరాల పొలంలో సాగు చేసిన కంది పంటకు అనుకోకుండా నిప్పు తగిలి కంది పంట మొత్తం దగ్ధమైనట్టు తెలిపారు. అప్పులు తెచ్చి మరి సాగుచేసిన కంది పంట దగ్ధం కావడంతో రైతు కన్నీరు మున్నీరయ్యారు. రెండు ఎకరాల్లో సాగుచేసిన కంది పంట పూర్తిగా దగ్ధం కావడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్టు, పంట కోసం తీసుకొచ్చిన అప్పు తిరిగి చెల్లించే మార్గం లేదని, కావున తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# వనపర్తి న్యూ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణాని సందర్శించిన

## -కంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెలే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్

**నాగర్ కర్నూల్ తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 18**

నేడు వనపర్తి పట్టణ న్యూ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణాన్ని సందర్శించిన వనపర్తి నియోజకవర్గ క%శీ%టేస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్.ప్రయాణ ప్రాంగణం లో ప్రయానికులకు కల్పిస్తున్న వసతులు ఏంటి బస్టాండ్ పరిశుభ్రత పై కాంట్రాక్టు తో వివరాలు అడిగితెలుసుకున్నారు.బస్టాండ్ ప్రాంగణం లో ఉదయం, సాయంత్రం వేళలో పాఠశాల తరువాత సమయంలో ఆకతాయిల బెడద ఉందని మా దృష్టికి వస్తుందని పోలీస్ శాఖ వారు తక్షణమే స్పందించి విధిగా రోజు పాఠశాల, కళాశాలలు విడిచిన సమయంలో బస్టాండ్ ప్రాంగణంలో పోలీస్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




# టీవీఎస్ జెఏసి చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ మహాధర్నా విజయవంతం ఆర్టిజన్ కార్మికులు 6000 మంది హాజరు.

## టీవీఎస్ జేఏసీ స్టేట్ చైర్మన్ ఈశ్వరరావు, కన్వీనర్ ఎస్.కె వజీర్, రాష్ట్ర కో చైర్మన్ చింత ఎల్లయ్య ప్రముఖుల హాజరు.

**నల్లగొండ తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 18.**

ఆర్టిజన్ కార్మికులు గత 20, 30 సంవత్సరాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 20 వేల మంది కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని వారిలో కొంతమంది మరణించిన సరైన బెనిఫిట్స్ అందలేదని ప్రస్తుత ప్రభుత్వం ఆర్టిజన్ కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ హామీలు నిలబెట్టుకోవాలని టీవీఎస్ జేఏసీ నాయకులు ఈశ్వర్ రావు, వజీరు, చింత ఎల్లయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్టిజన్ జేఏసీ కార్మికుల పిలుపుమేరకు బుధవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ లో ఆర్టిజన్ కార్మికులు వేలాది మందితో హాజరై మహాధర్ణ సభ ను విజయవంతం చేశారు.అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తమ కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారనిరాష్ట్రం ఏర్పాట అనంతరం తమకు అన్యాయం జరిగిందని విద్యుత్ రంగంలో అష్ట కష్టాలు అనుభవిస్తున్నారని వాపోయారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులకు తగిన న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టాలని లేదంటే 20,000 మంది కార్మికులు వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోటీవీ జేఏసీ స్టేట్ చైర్మన్ కే ఈశ్వర్ రావు కన్వీనర్ ఎస్ కే వజీర్, స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్యస్టేట్ జేఏసీ స్టేట్ మహిళ అధ్యక్షురాలు కె.ఆర్ రంజిత యనమల నరేందర్, అరవింద్, శంకర్ నాయక్, సలీం భాష,నాగరాజు, మురళి కోటి,శ్రీనివాస్ రెడ్డి,చంద్రారెడ్డి స్వామి, కృష్ణ లింగం,రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ సమాజం

# నూతన ఎన్.ఆర్ ఎలక్ట్రికల్ షాపుని ప్రారంభించిన దాసరి అశోక్.

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

చెన్నరావుపేట మండల కేంద్రంలో స్థానిక లింగగిరి గ్రామంలో ఎక్స్ రోడ్డు (గూడూర్ నెక్కొండ రహదారి) వద్ద బూరుగు చిన్న సూరయ్య కుమాడు రాజా గౌడ్ నూతన ఎన్.ఆర్ ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన దాసరి అశోక్. ఈ సందర్భంగా దాసరి అశోక్ మాట్లాడుతూ...నెక్కొండ మరియు నర్సంపేట దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అందుబాటులో గృహ ఉపకరణాల ఎలక్ట్రికల్ కి సంబంధించిన పరికరాలన్నీ అందుబాటులో సరసమైన ధరల్లో లభిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాగితొజు వీరన్న, బూరుగు సుధాకర్, కూరపాటి స్వామి, అనువుల యాదగిరి, కుసుమ వేణు, తదితరులు పాల్గొన్నారు




# అదాని ప్రధాని ఒక్కటే నాగారి గారి ప్రీతం

## రాజ్ భవన్ ముట్టడి పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ సమాజం, మేడ్చల్ జిల్లా:**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు అధాని కుంభకోణంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమంలో నాగరిగారి ప్రీతం తో పాటు పాల్గొన్న మేడ్చల్ జిల్లా యస్సీ సెల్ అద్యక్షులు పత్తి కుమార్ ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు హరివర్ధన్ రెడ్డి ,కుతాడి సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




# సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండండి -సిఐ బాబురావు

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)డిసెంబర్ 18**

గూడూరు, కొత్తగూడ, గంగారం మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ మద్య కాలంలో సైబర్ నేరగాళ్ళు కొత్త తరహా నేరాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్ళు మీకు ఫోన్ చేసి మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుల్/%ూా×/ా×% లము అంటూ కాల్ చేసి వారికి అత్యసరముగా డబ్బులు అవసరం అయ్యాయని, వెంటనే వారి నెంబర్ లకి ఫోనేపే/ గూగుల్ పే చేయాలనీ చెప్పి సాయంత్రం వరకు తిరిగి నగదు/లిక్విడ్ డబ్బులు ఇచ్చేస్తామని మాయమాటలు చెప్పి అమాయకపు ప్రజల వద్ద నుండి డబ్బులు కాజేస్తున్నారు. కావున మండల ప్రజలు అందరు ఇలాంటి సైబర్ నేరగాళ్ళు చేసే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండి మోసపోకుండా జాగ్రత్త పడండి, అలాగే మీ చుట్టూ పక్కల వారికి కూడా అవగాహనా కలిగించగలరు .ఒకవేళ ఈ తరహా ఫోన్ కాల్స్ మీకు వచ్చినట్లయితే వెంటనే ఆ ఫోన్ కట్ చేసి మీ సమీప పోలీస్ స్టేషన్ కు వెళ్ళి అతడి ఫోన్ నెంబర్ వివరాలు తెలియజేయగలరు. ఇట్లు గూడూర్ పి.యస్: గూడూర్ పోలీస్సెల్: 8712656960సెల్: 8712656963 కొత్తగూడ పి.యస్:సెల్: 8712656965గంగారం పి.యస్:సెల్: 8712656967




# త్వరలో తెలంగాణ ఆర్టీసీలో 3,039 ఉద్యోగాలు

**హైదరాబాద్:డిసెంబర్ 18 తెలంగాణ సమాజం ప్రతినిధి**

టీజీఎస్ఆర్టీసీలో కొత్తగా 3,039 ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయను న్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో వెల్లడించారు. అసెంబ్లీలో సభ్యులు వివేక్, ఆది శ్రీనివాస్,పాల్వాయి హరీష్,అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ... జిల్లా కేంద్రాలకు లింకు రోడ్లు ఏర్పాటు చేయాలని టార్గెట్ పెట్టుకు న్నామని, తెలిపారు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు సంతోషంగా ఉచిత ప్రయాణం చేస్తు న్నారని, దీంతో బస్సులకు డిమాండ్ పెరిగిందన్నారు. అందువల్ల రాష్ట్రంలో కొత్త రూట్లను కూడా పెంచుతా మన్నారు వేములవాడ, ధర్మపురి, కొండగట్టు క్షేత్రాల ను కలుపుతూ బస్సుల లింకింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఆవిర్భావం సమ యంలో ఆర్టీసీలో 55,000 మంది ఉద్యోగులుంటే, ప్రస్తుతం 40,000 మంది ఉన్నారని చెప్పారు. 15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్‌కు పంపిస్తున్నామ న్నారు.

# మహిళలు తయారు చేసే సామాగ్రికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు

## వ్యాపార విస్తరణ, లాభార్జన పై మహిళలకు అవగాహన కల్పించాలిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 18**

ఖమ్మంమహిళలు తయారు చేసే సామాగ్రికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలుసంక్రాంతి కంటే ముందు మహిళలకు వ్యాపార నైపుణ్యంపై 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించాలిమహిళా మార్ట్, మహిళ శక్తి అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్లివ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలిమహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు మహిళా మార్ట్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు. మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి

## విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలాచర్యలు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆంగ్లంలో విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి





**ఆంగ్లంలోమాట్లాడేందుకువిద్యార్థుల్లో భయం,మొహమాటం తొలగించాలి**

**వి కెన్ లెర్న్ అమలుపైసంబంధిత అధికారులతోసమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 18:**

ఖమ్మంవిద్యార్థులకు ఆంగ్ల పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నాడు తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ ప్రతినిధులు ఖమ్మం జిల్లాలో వి కెన్ లెర్న్ కార్యక్రమం అమలవుతున్న మామిళ్ళగూడెం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిజర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాడు లను తనిఖీ చేసి విద్యార్థుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో వి కెన్ లెర్న్ అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు, ఆంగ్లం మాట్లాడటం లో విద్యార్థుల పురోగతి, పాఠశాల టైం టేబుల్, తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతజిల్లాలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల పురోగతి పరీక్షిస్తూ ఉండాలని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుకునేలా మనం వారిని ప్రోత్సహించాలని అన్నారు.విద్యార్థులు నమ్మకంతో ఆంగ్లంలో సునాయసంగా మాట్లాడేందుకు చాలా సమయం పడుతుందని, విద్యార్థుల స్థితి గతులను ప్రతి క్వార్టర్ కు పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కాన్సెప్ట్ అర్థమయ్యేలా బోధన జరగాలని, క్లాస్ లో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ద వహిస్తూ వారు కూడా ఆంగ్ల భాష మాట్లాడేలా చూడాలని అన్నారు.విద్యార్థులు తప్పులు మాట్లాడినా వెంటనే కరెక్ట్ చేయాల్సిన అవసరం లేదని, ముందు భయం, మొహమాటం లేకుండా విద్యార్థులు మాట్లాడడం ముఖ్యమని, విద్యార్థులలో నమ్మకం కలిగితే భాష నేర్చుకోవడం ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, అకడమిక్ మానిటరింగ్ అధికారి కే. రవి కుమార్, తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ప్రతినిధులు పవిత్ర, అస్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మరో ఉచిత హామీకి ఆప్ హామీ

మొదటి పేజీ తరువాయి

. 'వయో వృద్ధుల సంరక్షణ మా బాధ్యత. మీరెంతో కష్టపడి పనిచేసి దేశాన్ని ముందుకు తీసుకొచ్చారు' అన్నారు. సీనియర్ సిటిజన్లు అనారోగ్యానికి గురైతే వారి చికిత్సకు అయ్యే ఖర్చుకు గరిష్ఠ పరిమితి ఏమీ ఉండదని కేజ్రీవాల్ తెలిపారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదల వుతుందని.. ఆప్ కార్యకర్తలే ఇళ్లకు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. వారు ఇచ్చే కార్డును జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తాము అధికారంలోకి రాగానే.. ఈ ఉచిత చికిత్స విధానాన్ని అమలు చేస్తామన్నారు. మరోవైపు, ఢిల్లీ ఎన్నికల సన్నద్ధతపై సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం ఈ వారంలోనే సమావేశం నిర్వహించనుంది. ఈ క్రమంలో త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఆప్ 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆప్ చీఫ్ కేజ్రీవాల్ న్యూదిల్లీ నుంచి పోటీ చేయనున్నారు.. సీఎం ఆతిశీ కల్కాజీ సీటు నుంచి బరిలో నిలవనున్నారు.

telanganasamajam.com
తెలంగాణ సమాజం
తెలుగు దినపత్రిక

# ఒజీలో డీజే టిల్లు భామ నేహాశెట్టి



టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్ అండ్ ఫ్యాన్స్. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


# నా ఫేవరేట్ మూవీ గీతాగోవిందం - దొమ్మరాజు గుకేశ్

ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా భారత గ్రాండ్ మాస్టర్, యువ కెరటం దొమ్మరాజు గుకేశ్ నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, డింగ్ లిరెన్ (చైనా)ను ఓడించి ఛాంపియన్‌గా నిలవాలన్న కల నెరవేర్చుకున్నాడు. ఈ విజయంతో గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. అయితే చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా నిలిచిన గుకేశ్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మంగళవారం సత్కరించడంతో పాటు రూ.5 కోట్ల చెక్కును బహూకరించారు. దీంతో పాటు చెస్‌ను ప్రోత్సహించడానికి అకాడమీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇదిలావుంటే.. రీసెంట్‌గా గుకేష్‌ను ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూ చేయగా.. తనకు నచ్చిన సినిమా విజయ్ దేవరకొండ నటించిన 'గీత గోవిందం' అని తెలిపాడు. గుకేష్ మాట్లాడుతూ.. నాకు తమిళంలో సూర్య నటించిన సూర్య సన్ ఆఫ్ కృష్ణన్ సినిమాతో పాటు తెలుగులో గీత గోవిందం ఇష్టం అని తెలిపాడు. ఇక హిందీలో హృతిక్ రోషన్ హీరోగా వచ్చిన జిందగీ నా మిలేగీ దోబారా అనే సినిమా ఇష్టం అని తెలిపాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం గీత గోవిందం. పరశురాం దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా.. రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.




# మెగా ప్రయోగం

చిరంజీవి సినిమా అంటే.. అందమైన ఇద్దరు హీరోయిన్లుండాలి. అదిరిపోయే బీట్ ఉన్న పాటలుండాలి. అదరహో అనిపించే స్టెప్పులుండాలి. మెగా టైమింగ్‌కి తగ్గట్టు డైలాగులుండాలి.. ఈవన్నీ ఉంటేనే అది చిరంజీవి సినిమా. కానీ మెగాస్టార్ ఇవేమీ లేకుండా ప్రయోగాత్మక సాహసానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఆ తర్వాత అనిల్ రావిపూడి సినిమా ఉంటుంది. ఆ తర్వాత 'దసరా'ఫేం శ్రీకాంత్ ఓదెల సినిమా చేస్తారు చిరంజీవి. ఈ సినిమా విషయంలోనే చిరంజీవి ప్రయోగం చేయనున్నారని తెలుస్తున్నది. ఈ సినిమా కమల్‌హాసన్ 'విక్రమ్' తరహాలో ఉంటుందట. ఇందులో ఫైట్లు తప్ప డాన్సులు, హీరోయిన్లతో ఆటపాటలు, కామెడీ ఇలాంటివేం ఉండవంట. చిరు క్యారెక్టర్ చాలా ఇంటెన్స్‌గా ఉంటుందని, మెగా అభిమానులు పండుగ చేసుకునేలా క్యారెక్టరైజేషన్ ఉంటుందని సమాచారం.



# జాక్‌తో ముందుకు వస్తున్న జొన్నలగడ్డ

టాలీవుడ్ యాక్టర్ సిద్ధు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 37గా వస్తోంది. మేకర్స్ తాజాగా విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్‌ను 2025 ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నట్టు ప్రకటించగా.. రిలీజ్ వాయిదా పడుతుందంటూ వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాక్ సినిమాను ఇదే తేదీన విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. తాజా లుక్‌లో నిర్మానుష్య ప్రదేశంలో ఓ వైపు జీపు కనిపిస్తుండగా.. మరోవైపు గన్‌ను చూడొచ్చు. రాజాసాబ్ తేదీన వస్తుండటంతో సూపర్ బజ్ క్రియేట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సిద్దు జొన్నల గడ్డ దీంతోపాటు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమా చేస్తుండగా.. మరోవైపు టిల్లు 3 కూడా లైన్‌లో ఉంది.




# వరుస సినిమాలతో అజిత్‌కుమార్ బిజీ

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా వస్తోన్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 2025 జనవరిలో పొంగళ్ కానుకంగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. మేకర్స్ నుంచి విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త స్టిల్స్ రూపంలో బయటకు వచ్చింది. విదాముయార్చి షూటింగ్ చివరి దశలో ఉంది. అజిత్ కుమార్ స్టైలిష్ సూట్‌లో ఉండగా.. త్రిష చీరకట్టులో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని మెస్మరైజ్ చేస్తోంది. ఈ క్రేజీ స్టార్లు అందమైన లొకేషన్‌లో చిరునవ్వులు చిందిస్తూ నడుచుకుంటూ వస్తున్న స్టిల్‌తోపాటు లొకేషన్‌లో దిగిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ ఈ షూట్ లొకేషన్ ఎక్కడనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. విదాముయార్చి పోస్టర్లు ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63ను కూడా చేస్తుండగా.. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.





# అచితూచి సంయుక్త మీనన్ సినిమాలు

ఇండస్ట్రీలో 90శాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. రాశి కన్నా వాసి ముఖ్యమన్నట్టు ఆచితూచి సినిమాలను ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది ఈ మలయాళ మందారం. ప్రస్తుతం సౌత్‌లో అన్ని భాషలూ కలిపి ఓ అరడజను సినిమాలు ఈ అమ్మాయి చేతిలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఇటీవలే ఓ తెలుగు సినిమాకు ఈ ముద్దుగుమ్మ పచ్చజెండా ఊపేసిందట. పైగా అది లేడీ ఓరియెంటెడ్ సినిమా అని సమాచారం. రాజేష్ దండా నిర్మిస్తున్న ఈ చిత్రానికి యోగి దర్శకుడు. ఈ సినిమాకు 'రాక్షసి' అనే టైటిల్‌ని అనుకుంటున్నారట. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈ టైటిల్‌ని రిజిస్టర్ కూడా చేయించినట్టు తెలుస్తున్నది. ఇందులో సంయుక్త పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనుందని వినికిడి. పేరుకు తగ్గట్టే వైల్డ్‌గా ఈ పాత్ర బిహేవ్ చేస్తుందట. అందుకే ఈ కథకు 'రాక్షసి' అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈ సినిమా నిర్మాణంలో కూడా సంయుక్త భాగస్వామిగా ఉంటారని తెలుస్తున్నది.